క్లుప్తంగా

గ్రామ దేవతల ఉత్సవాలు ప్రజల ఐక్యతకు దోహదం




మాచర్ల రూరల్: గిరిజనుల ఆరాధ్యదైవం మహాలక్ష్మమ్మ అమ్మవారి తిరునాళ్లను క్రమంతప్పకుండా భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించుకోవటం గ్రామ ప్రజల ఐక్యతకు, అభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అచ్చమ్మకుంట గ్రామంలో అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు బూడిద శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు మండ్లి మల్లుస్వామి, ఎంపీటీసీ రంగానాయక్, మాద్యానాయక్, రవినాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ పనులపై ప్రజావేదిక

మాచవరం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు గాను నేడు మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. సామాజిక తనిఖీలు చేపట్టి, ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆయా గ్రామాల్లో తనిఖీ బృందం దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు బహిరంగ ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున కార్యక్రమానికి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, అర్జీదారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యం



విజయపురిసౌత్: మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పీఎం మత్స్యసంపద యోజన కింద విజయపురిసౌత్‌కు చెందిన కారే ముసలయ్య రాయితీపై కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఆయన ప్రారంభించి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. మాచర్ల మత్స్యశాఖ అధికారి ఎస్ సంజీవరావు మాట్లాడుతూ కారే ముసలయ్యకు పీఎం మత్స్యసంపద యోజన కింద సబ్సిడీ వాహనం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాచర్ల మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మత్స్యశాఖ మాచర్ల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, నాయకులు పలువురున్నారు.

ఎత్తిపోతలలో దత్తాత్రేయ జయంతి వేడుకలు

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని ఎత్తిపోతలలో మధుమతి సమేత ఏకముఖి దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు మంగళవారం ఆలయ చైర్మన్ పగడాల వెంకటేశ్వర్లు, ఈవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీపాద శర్మ విఘ్నేశ్వర పూజ, నవగ్రహారాధన, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మన్యుసూక్త పారాయణ తదితర పూజలు నిర్వహించారు. మాచర్ల రూరల్ సీఐ సమీముల్లా ఆధ్వర్యంలో ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

సత్యసాయి ప్రేమ మందిరంలో దత్తజయంతి..

స్థానిక సత్యసాయి ప్రేమ మందిరంలో దత్త జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్తలు కె.సాయిహరి ప్రసాద్, ఆవుల సత్యనారాయణల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

జిల్లా యువజన జాయింట్ సెక్రటరీగా చౌదరిరెడ్డి

పిడుగురాళ్లరూరల్: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం పల్నాడు జిల్లా సెక్రటరీగా మండలంలోని పందిటివారిపాలెం గ్రామానికి చెందిన చౌదరిరెడ్డి నియమితులయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పలువురు అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావటం కోసం కృషి చేసిన గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు కేసీపీ దత్తు పుట్టినరోజు వేడుకలు

మాచర్ల: రాష్ట్రంలో మొట్టమొదటగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో కీలకపాత్ర వహించిన డాక్టర్ కేఎల్ దత్తు పుట్టినరోజు వేడుకలను బుధవారం నిర్వహించనున్నట్లు కేసీపీ సంస్థల నిర్వాహకులు, జీఎం వెంకటరమణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. అన్ని రకాలుగా మాచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన కేసీపీ దత్తు పుట్టినరోజు వేడుకలు బుధవారం సంస్థలో నిర్వహించటం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల వారు హాజరు కావాలన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు సువర్ణ అవకాశం

- అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా
- ఊరూరా ఆడుదాం ఆంధ్రా సంబరాలు



క్రీడాజ్యోతిని వెలిగించిన ఎంపీపీ చౌడేశ్వరి, డీడీవో, మండల ప్రత్యేక అధికారి, పార్టీ నాయకులు

దాచేపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రా సువర్ణ అవకాశంగా భావించి సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండల వ్యాప్తంగా మంగళవారం ప్రారంభించారు. నగర పంచాయతీ పరిధిలో చైర్మన్ కొప్పుల సాంబయ్య, గ్రామీణ ప్రాంతాల్లో జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, సొసైటీ చైర్మన్ బత్తుల లింగారెడ్డి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోని క్రీడాకారుల ప్రతిభను బాహ్య ప్రపంచానికి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టారని ఇది క్రీడాకారులకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శోభారాణి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు జంగా సురేష్, వినుకొండ కోటేశ్వరరావు, కూసం నాగిరెడ్డి, కర్పూరపు వెంకట కోటయ్య, వెంకటచారి, శ్రీనివాసరావు, కొండానాయక్, అంకిరెడ్డి పాల్గొన్నారు.

మాచవరంలో ఆడుదాం ఆంధ్రా

మాచవరం: గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడా ప్రతిభను వెలికితీసి, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి బి.శ్రీకష్ణదేవరాయలు అన్నారు. మండల కేంద్రమైన మాచవరం జెడ్పీ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు క్రీడా సంబరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. క్రీడాకారులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆటల పోటీలను ప్రారంభించారు. మండలంలోని పిల్లుట్ల సచివాలయ పరిధిలో క్రీడా పోటీలను మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి ప్రారంభించారు. పిన్నెల్లి, వేమవరం, మోర్జంపాడు జెడ్పీహైస్కూళ్లలో క్రీడా పోటీలను ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో యు.వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ శివాయదవ్, వైస్ ఎంపీపీ నన్నేషైదా, స్థానిక సర్పంచ్ రాగిడి నరేష్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ కార్యదర్శి కొండలు, చేనేత విభాగం సహాయ కార్యదర్శి సుబ్బారావు, జీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అనిల్‌కుమార్, క్రీడల కో ఆర్డినేటర్ నర్సిరెడ్డి, కో ఆప్షన్‌మెంబర్ మహమ్మద్ జానీ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



గామాలపాడులో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేష్



మాచవరంలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

కంభంపాడులో ఆడుదాం ఆంధ్రా

మాచర్ల రూరల్: గ్రామీణ ప్రాంత యువతీయువకులలోని క్రీడాస్ఫూర్తిని వెలికితీసి వారి ప్రతిభను జాతీయ స్థాయిలో చాటి చెప్పేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఏర్పాటు చేయటం ఆనందకరమని మండల పార్టీ సీనియర్ నాయకుడు బూడిద శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కంభంపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడా పోటీలు ప్రారంభించి ఆయన మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు విద్యార్థుల్లో స్నేహపూర్వక వాతావరణానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మండ్లి మల్లుస్వామి, ఇన్‌చార్జి డీఎఫ్‌వో రామచంద్రరావు, ఎంపీడీవో సరోజనీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి, పిన్నెల్లి రామ్మోహనరెడ్డి, శివారెడ్డి, సర్పంచ్ మున్నా పాపయ్య, ఎంపీటీసీ అచ్చమ్మ, ఎంఈవోలు వేముల నాగయ్య, అల్లి సురేష్, ఈవోపీఆర్‌డీ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం, పీఈటీలు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ఆడుదాం ఆంధ్రా

వెల్దుర్తి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన వచ్చిందని మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించి క్రికెట్ ఆడారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడల పట్ల అభిరుచి ఉన్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావు నాయక్, ఎంపీపీ చింతా శివరామయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంజనేయులు, రాఘవాచారి, శివ, వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, రఘురామయ్య తదితరులున్నారు.

రెంటచింతలలో ఆడుదాం ఆంధ్రా..

రెంటచింతల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఊరూరా పండుగ సంబరాలు మొదలైనట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో ఆమె డీడీవో, మండల ప్రత్యేక అధికారి యార్లగడ్డ మహాలక్ష్మి, పార్టీ నాయకులతో కలిసి ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. సీఎం జగన్ గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు మెరుగైన విద్యతో పాటు వారిలో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి ఆటలపోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మోర్తల ఉమ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు నవులూరి భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ పమ్మి సీతారామిరెడ్డి, గోలి సర్పంచ్ మున్నా చంద్రం, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, విజయ్‌రెడ్డి, మర్రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో...

పిడుగురాళ్ల: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్ అన్నారు. పట్టణంలోని కళ్లం టౌన్ షిప్‌లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 15 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను వెలికి తీయటానికి ఆడుదాం ఆంధ్రా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరెడ్డి, అన్నెం పద్మావతి, కొక్కెర శ్రీనివాసరావు, అజ్మీర శారద, ముక్కంటి, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, అన్నెం బంగారురెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గిలో ఆడుదాం ఆంధ్రా ప్రారంభం

దుర్గి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఘనంగా ప్రారంభమయ్యింది. మంగళవారం అడిగొప్పల సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఎంపీపీ ఏసూరి సాయి శంకర్ ప్రారంభించారు. మండల పరిధిలోని వివిధ సచివాలయాలలో మొత్తం 87 జట్లు నమోదు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని స్పెషలాఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ ఎం.రమేష్ కుమార్, ఎంపీడీఓ సమతావాణిలు ప్రారంభించారు. ముటుకూరు, ధర్మవరం, ఓబులేశునిపల్లె, ఆత్మకూరు, పోలేపల్లి, కోలగుట్ల, గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా శ్రీనివాసరావు, ఈఓపీఆర్‌డీ జీఎల్ గుప్తా, సర్పంచ్‌లు నలబోతు చిన్నబ్బాయి, రాయపాటి మాణిక్యం, దేశం శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, నాయకులు చిన వెంకటయ్య, రామయ్య, ఎంపీటీసీలు షేక్ హుస్సేన్, కటకం గోపాల్, ఎస్ఎంసీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, యలమంద, గౌరెడ్డి, వెంకటరెడ్డి, మధు, లక్ష్మినారాయణ, పంచాయతీ సెక్రటరీ హఫీజుద్దీన్, సిబ్బంది, నాయకులు, క్రీడాకారులు తదితరులున్నారు.



కేసానుపల్లిలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



క్రికెట్ ఆడుతున్న మాచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి



కంభంపాడు గ్రామంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



అడిగొప్పలలో పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ ఏసూరి శంకర్, తహసీల్దార్ రమేష్

ఘనంగా రంగా వర్ధంతి



వంగవీటి వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వంగవీటి అభిమానులు

దాచేపల్లి : స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాయలంలో రంగా చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలహీనవర్గాల ఆశాజ్యోతి రంగా అని, రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణా, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్‌బాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, జోనల్ ఇన్‌చార్జి మాశెట్టి బుజ్జి, వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మునగా శ్రీనివాసరావు, పట్టణ అధికార ప్రతినిధి కొమ్ము బుజ్జి పాల్గొన్నారు.

దుర్గిలో రంగా వర్ధంతి

దుర్గి: పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం అన్నారు. రంగా 35వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం దుర్గిలో రంగా విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు శెట్టిపల్లి యలమంద, మండల యూత్ కన్వీనర్ యకటీల బుచ్చిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసయ్య, చిన వెంకటయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నాగేశ్వరరావు, గోపాల్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, కొండలు, శ్రీనివాసరావు, నాయకులు, కాపు సంఘీయులు పాల్గొన్నారు.

పిడుగురాళ్లలో వంగవీటి వర్ధంతి

పిడుగురాళ్ల: పట్టణంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతో మంది యువతకు వంగవీటి మోహన్ రంగ జీవితం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నూతి నారాయణ, ఆకుల నాంచారయ్య, కామిశెట్టి రమేష్, అమరలింగేశ్వరరావు, సూర్యనారాయణ, దూదేకుల కాశీం, చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు, సత్కారాలు

వెల్దుర్తి: వెల్దుర్తి మండల వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడుగా గొట్టిపాళ్ళ గ్రామానికి చెందిన కాయకోకుల రామాంజి ఎంపిక కావటంతో ఆయన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసారు. రామాంజిని పీవీఆర్ శాలువా, పూలమాలతో సత్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఊరబండి మన్నెయ్య, పంగా కాశయ్య, బూడిద వెంకటేశ్వర్లు, కాయకోకుల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

అధికారి ప్రతినిధి బుజ్జికి సన్మానం

దాచేపల్లి : వైఎస్సార్‌సీపీ పట్టణ అధికార ప్రతినిధిగా నియమితులైన కొమ్ము బుజ్జిని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం శాలువా, పూలదండలతో సన్మానించి అభినందించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చేందుకు కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు తెలిసేలా కృషి చేయాలని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు సుభాని, కృష్ణ, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, బత్తుల లింగారెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులున్నారు.

మాచర్ల: పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శిగా ఎంపికైన మాచర్ల పవన్‌కుమార్‌ను మంగళవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యవర్గ సభ్యులు బొంగురు, 18వ వార్డు పాస్టర్ మేడి యాకోబు, ఆదిరాల యోహాను, కుక్కమూడి వెంకయ్య, ఆదిరాల ప్రసాద్, శిరిష, శాంసన్, పలువురు చర్చి పాస్టర్‌లు శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు.



శ్రీనివాసరెడ్డిని అభినందిస్తున్న పీవీఆర్ తదితరులు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

వెల్దుర్తి: వైఎస్సార్‌సీపీలో కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన వారికి పదవులు వాటంతటవే వస్తాయని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం మాచర్ల వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ఎంపికైన దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి పీవీఆర్‌ని సత్కరించారు. వైఎస్సార్‌సీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసే వారిని అన్ని విధాలా ఆదుకుంటామని పీవీఆర్ అన్నారు. నూతనంగా పదవి పొందిన శ్రీనివాసరెడ్డికి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు పీఆర్కే, పీవీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, మాజీ జెడ్పీటీసీలు భాస్కర్‌రెడ్డి, గోపిరెడ్డి, ఎంపీటీసీ అయ్యన్న, పాలపల్లి సర్పంచ్ వెంకట్రామయ్య, యంగ్ర గాలయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు అభినందించారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



ప్రభుత్వ విప్ పీఆర్కేను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న సతీష్‌రెడ్డి

రెంటచింతల: మహానేత ఆశయసాధన కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించిన వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు తాను ఎల్లవేళల అండగా ఉంటానని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్‌సీపీ రెంటచింతల మండల యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులైన కొమ్మారెడ్డి సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పీఆర్కే, పీవీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ గ్రామాలలోని పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను సమన్వయం చేసుకుంటూ 2024 సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. తనపై పార్టీ పెద్దలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానీయనని గ్రామాలలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సతీష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, పార్టీ నాయకులు ఇన్నారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మర్రెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులున్నారు.

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ తిరునాళ్ల



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ అమ్మవారు



సిడిమాను ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, భక్తులు

ఉత్సాహంగా సిడిమాను ఉత్సవాన్ని ప్రారంభించిన పీఆర్కే

మంచికల్లు(రెంటచింతల): మండలంలోని మంచికల్లు గ్రామంలో మంగళవారం పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. మంచికల్లు తిరునాళ్ల సందర్భంగా మంగళవారం ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ నియోజకవర్గ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి పోలేరమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిడిమాను వద్ద పూజలు చేసి సిడిమాను ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్లపాటి చంద్రారెడ్డి, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, సొసైటీ అధ్యక్షులు పింగళ వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎస్.భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గీదా సీతారామిరెడ్డి, గోగుల పుల్లారెడ్డి, మేకపోతుల పేర్రెడ్డి, నెవలి చిన్న నాగిరెడ్డి, నెవలి సీతారామిరెడ్డి, యరపతినేని నరసింహారావు, పి.మల్లారెడ్డి, మాచర్ల యాకోబు, పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యమే సీఎం జగన్ లక్ష్యం

- రూ.25 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు
- ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: రాష్ట్రంలో ప్రతి పేదవానిని ఆదుకునేందుకు రూ.25లక్షల వరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని విస్తృతం చేయటం ఎంతో అభినందనీయమని పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన రూ.25లక్షల ఆరోగ్య శ్రీ కార్డులను రైల్వే స్టేషన్ రోడ్డులోని సచివాలయ పరిధి లబ్ధిదారులు పలువురుకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంత ముందడుగు వేసిన సీఎం ఎవరూలేరన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబాన్ని ఆరోగ్య పరంగా ఆదుకోవటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. సీఎం జగన్ సేవలు సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నాయన్నారు. ఆరోగ్యపరంగా ఎంతో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలను ఆదుకునేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నాయకులు, ఆరోగ్య శ్రీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైభవంగా పాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల



అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

గురజాల: పట్టణంలో వేంచేసియున్న పాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరునాళ్లను పురస్కరించుకుని భక్తులు అమ్మవారిని దర్శించు కుని త రించారు. మెక్కుబడులు ఉన్న వారు పొంగళ్లు నైవేద్యంగా సమర్పించారు. మండలంలోని ప్రజలు ఉత్సవంలో ఎంతో ఉత్సాహంగా పా ల్గొన్నారు. లడ్డూ ప్రసాదాన్ని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ కనకం ఆదినారాయణ దత్తు, ఈవో గణపతి సురేష్‌లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టారు. అమ్మవారిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ నారాయణమ్మబుజ్జి, నగర పంచాయతీ చైర్మన్ పవన్మయి వీరారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ షేక్ బడేజానీ, కన్యాకుమారిప్రసాద్, వైస్ ఎంపీపీ శేషమ్మచలమయ్య, గుంటూరు రైల్వే బోర్డు కమిటీ మెంబర్ రవిశంకర్, మండల కన్వీనర్ గాంధీ, పట్టణ కన్వీనర్ అన్నారావు, సైదారెడ్డి, సత్యం, లక్ష్మణ్, వైద్యుడు శ్రీనివాస్ దర్శించుకున్నారు.

కనుల పండువగా సిడిమాను ఉత్సవం..

సాయంత్రం సిడిమాను ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సిడిమానును ఈవో గణపతి సురేష్, కమిటీ చైర్మన్ కనకం ఆదినారాయణ దత్తుల ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమణాకాంత్ రెడ్డి, తహసీల్దార్ మీసాల దానియేలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన అనంతరం సిడిమానును గ్రామ వీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ పల్లపురాజు ఆదేశాల మేరకు సీఐ టి.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎస్ఐలు బి.అనంత కృష్ణ, అశోక్‌బాబు బందోబస్తు నిర్వహించారు. పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు స్మైల్ ఫౌండేషన్ సభ్యులు అమ్మవారి చిత్రపటాలు పంపిణీ చేశారు. సాయంత్రం పలు పార్టీల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.